## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:24 | ఆదివారం ఆగస్ట్ 17 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# భారత్‌కు శుభాంశు శుక్లా..
# మోదీతో భేటీ అయ్యే అవకాశం..!

యాక్సియం-4 మిషన్‌తో భారత రోదసి చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు వ్యోమగామి శుభాంశు శుక్లా . ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన భారత్‌కు పయనమయ్యారు. రాగానే ప్రధాని మోదీ తో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

యాక్సియం-4 మిషన్ విజయవంతం తర్వాత తొలిసారి భారత్‌కు వస్తున్నానంటూ శుక్లా పోస్టు ద్వారా తెలిపారు. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు విమానంలో కూర్చున్నప్పుడు భావోద్వేగానికి గురైనట్లు తెలిపారు. మిషన్ కోసం గతేడాది నుంచి తన స్నేహితులు, కుటుంబసభ్యులకు దూరంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇది తనను ఎంతో బాధించిందన్నారు. వారిని కలిసి తన అనుభవాలను పంచుకునేందుకు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాను విమానంలో కూర్చొన్న ఫొటోను పంచుకున్నారు. ఆదివారం భారత్‌కు రానున్న శుక్లా.. సోమవారం మోదీతో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈనెల 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవంలో కూడా శుక్లా పాల్గొంటారని వెల్లడించాయి.

ఇస్రో ఛైర్మన్‌కు తమిళనాడు ప్రభుత్వ పురస్కారం

ఇటీవల నిర్వహించిన యాక్సియం-4 మిషన్ ప్రయోగం విజయవంతమైంది. రోదసిలో 18 రోజులు గడిపి మానవాళికి ప్రయోజనం కలిగించే పలు ప్రయోగాలను నిర్వహించిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బృందం జులై 15న భూమికి తిరిగి వచ్చింది. వచ్చిన వెంటనే వ్యోమగాములను క్వారంటైన్ సెంటర్‌కు తరలించారు. వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ (పోలండ్), టిబర్ కపు ఈ బృందంలో ఉన్నారు.



## రాష్ట్రపతికి కోర్టు గడువు విధించవచ్చా..? కేంద్రం ఎలా స్పందించిందంటే..!



శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువు లోగా ఆమోదించాలంటూ కోర్టులు వారిని నిర్దేశించవచ్చా అనే అంశంపై అభిప్రాయాలు తెలియజేయాలని ఇటీవల సుప్రీం కోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి పంపిన లిఖిత పూర్వక వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. అందులో రాష్ట్రపతి, గవర్నర్‌ల ఆమోదానికి గడువు విధించే అధికారం కోర్టుకు ఉండదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. కొన్ని విషయాల్లో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే రాజ్యాంగపరంగా గందరగోళం తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.బిల్లులపై గవర్నర్లు అంగీకారం తెలిపే విషయంలో కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ.. గడువు విధించడం వల్ల రాష్ట్రపతి, గవర్నర్ల అత్యున్నత స్థానాన్ని తగ్గించినట్లు అవుతుందని కేంద్రం తెలిపింది.

## ఆ ప్రాంతాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించాలి: సీఎం రేవంత్



హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో సహాయక బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు. ఆ ప్రాంతాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించాలని ఆదేశించారు. వాగులు పొంగే ప్రమాదమున్న జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముంపు ముప్పు ఉన్న లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ఆదేశించారు."జలాశయాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలి. నీటి విడుదలపై కలెక్టర్లు క్షేత్రస్థాయి సిబ్బందికి ముందస్తు సమాచారం ఇవ్వాలి. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలి. నగర, పురపాలక, గ్రామాల పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. వైద్యారోగ్య శాఖ అధికారులు అవసరమైన ఔషధాలు సిద్ధంగా ఉంచుకోవాలి. అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. ప్రధానంగా హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి. జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ తక్షణమే స్పందించాలి" అని సీఎం ఆదేశించారు.

# రజనీకి చంద్రబాబు, మోడీల అభినందనలు

## కృతజ్ఞతలు తెలిపిన తలైవా రజనీ కాంత్

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ధన్యవాదాలు తెలిపారు. తలైవా ఇండస్ట్రీక్రి వచ్చి 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రెండు రోజుల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కూడా ఆయనకు అభినందనలు తెలిపారు. చంద్రబాబు పోస్ట్‌ను షేర్ చేసిన రజనీ.. ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



మీ మాటలు నా హృదయాన్ని తాకాయి. మీ అభినందనలు నాకు ఆనందాన్నిచ్చాయి. మీ సందేశం నా మనసుకు హత్తుకుంది. ఈ శుభాకాంక్షలు నాలో స్ఫూర్తి నింపాయి. మీ లాంటి వ్యక్తుల ప్రేమ, స్నేహంతో నేను సినిమా పరిశ్రమలో ఉత్తమంగా రాణించడానికి కృషిచేస్తాను అంటూ చంద్రబాబుకు రజనీకాంత్ థాంక్స్ చెప్పారు. ఆగస్టు 15 నాటికి సూపర్ స్టార్ ఇండస్ట్రీలో ప్రవేశించి 50 ఏళ్లు పూర్తయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న ఫొటోను పంచుకొని ఏపీ సీఎం శుభాకాంక్షలు తెలిపారు. రజనీకాంత్ తన సినిమాలతో ప్రేక్షకులను అలరించడమే కాకుండా సందేశాలు కూడా ఇస్తారని కొనియాడారు. సామాజిక సమస్యలపై కూడా పలు చిత్రాలు తీశారని.. అవి ఎంతోమందిని కదిలించాయని తెలిపారు. ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ కూడా రజనీకాంత్‌కు విషెస్ చెప్పారు. ఆయన పోషించిన వైవిధ్యమైన పాత్రలు ప్రేక్షకులపై ఎంతో ప్రభావం చూపాయన్నారు. ఇలాగే మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. మోదీకి సైతం రజనీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. తానెంతగానో గౌరవించే నాయకుడి నుంచి అభినందనలు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ పోస్టు పెట్టారు.

# రజనీకాంత్ స్టైలే వేరు

### నేటి తరంలోనూ రజనీకి అభిమానులు

### అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్



అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏపీ డిప్యూటీ-సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు చెప్పారు. నటుడిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజనీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని ఆకాంక్షించారు.

2లో▸

## రూ.4,100 కోట్లతో గ్రేటర్ వరంగల్లో యూజీడీ పనులు



2లో▸

## ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ దిగి ట్యాగ్ చేయండి: మంత్రి లోకేశ్



అమరావతి: రాష్ట్రంలో మహిళా సాధికారత ఎలా ఉందో ప్రపంచానికి చాటుదామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ దిగి FREEbusTicketSelfie అని ట్యాగ్ చేయాలని మహిళలను కోరారు. సురక్షితంగా.. గౌరవంతో కూడిన ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మహిళకు కల్పిస్తోందని వెల్లడించారు. మహిళలకు కల్పిస్తున్న ప్రతి ఉచిత బస్సు టికెట్ ఆశ, స్వేచ్ఛ, గౌరవంతో కూడినదని వ్యాఖ్యానించారు. ఇది స్వాతంత్ర్యం, సమానత్వంతో కల్పించిన అవకాశం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శక్తి, ఉచిత బస్సు ప్రయాణ పథకంతో మహిళలకు సాధికారత కల్పించడం గర్వంగా ఉందని మంత్రి లోకేశ్ అన్నారు.

# రూ.4,100 కోట్లతో గ్రేటర్ వరంగల్లో యూజీడీ పనులు

రూ.4,100 కోట్లతో గ్రేటర్ వరంగల్లో యూజీడీ పనులు :మంత్రి పొంగులేటి
రెవెన్యూ, ఉమ్మడి వరంగల్ ఇన్?చార్జి మంత్రి పొంగులేటి

వరంగల్/ ఖిలావరంగల్ (మామునూరు), వెలుగు: గ్రేటర్ వరంగల్ అభివృద్ధే లక్ష్యంగా త్వరలో రూ.4,100 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తామని ఉమ్మడి వరంగల్ ఇన్‌చార్జి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గ్రేటర్ వరంగల్ ను డెవలప్ చేయడానికి రూ.5 వేల కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. శుక్రవారం ఖిలా వరంగల్ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు.

అనంతరం మాట్లాడుతూ ఓరుగల్లు జిల్లావాసుల చిరకాలవాంఛగా ఉన్నమామునూర్ ఎయిర్‌పోర్ట్ కలను సాకారం కాబోతోందన్నారు. విమానాశ్రయ భూసేకరణకు ఇప్పటికే రూ.205 కోట్లు కేటాయించామన్నారు.

## యుపిక్స్ మోసం కేసులో ముగ్గురి అరెస్టు



విజయవాడ: యుపిక్స్ మోసం కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. విజయవాడలోని ఆది శేషయ్య వీధిలో యుపిక్స్ పేరిట కంపెనీని ఏర్పాటు చేసి.. హాలీవుడ్ సినిమాలకు యానిమేషన్ పేరిట నిందితులు మోసాలకు పాల్పడ్డారు. నరసరావుపేటకు చెందిన ఇద్దరు బాధితుల ఫిర్యాదుతో ఏప్రిల్ 14న యుపిక్స్ కంపెనీపై సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. నిందితులను సత్యకిరణ్, రాజేంద్రబాబు, రాజీవ్ కృష్ణలుగా గుర్తించి అరెస్టు చేశారు. కేసు వివరాలను సీపీ రాజశేఖర్‌బాబు తాజాగా మీడియాకు వెల్లడించారు. 183 మంది నుంచి రూ.353 కోట్లు వసూలు చేసి యుపిక్స్ గ్రూప్‌లో పెట్టుబడులు పెట్టినట్లు సీపీ తెలిపారు. " 2024లో రూ.194 కోట్ల డిపాజిట్లను సొంత ఖాతాల్లోకి మళ్లించారు. నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశాం. యుపిక్స్ కంపెనీ నుంచి అక్రమంగా డబ్బు పొందిన వారు తిరిగి చెల్లించాలి. లేనిపక్షంలో డబ్బు పొందిన వారిపైనా కేసులు నమోదు చేస్తాం." అని సీపీ హెచ్చరించారు.

# శ్రీశైలం ప్రాజెక్టు 5గేట్లు ఎత్తి నీటి విడుదల



శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతుండటంతో మరో గేటును ఎత్తారు. ప్రస్తుతం 5 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. శ్రీశైలంలో 1,89,169 క్యూసెక్కులు చేరుతోంది. శ్రీశైలం నుంచి 2,34,544 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 35,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,509 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. 5 స్పిల్ వే గేట్ల ద్వారా 1,33,720 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.10 అడుగులకు చేరింది.

## ఏకగ్రీవంగా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక.. అధ్యక్షుడిగా కేశినేని శివనాథ్



విజయవాడ: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైంది. తాడేపల్లిలోని విజయవాడ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఏసీఏ అధ్యక్షుడిగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శిగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్ష పదవి ఎన్నిక సాంకేతిక కారణాలతో వాయిదా పడగా.. 34 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. మూడేళ్ల కాలపరిమితితో ఏపీలో క్రికెట్ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయనుంది. భవిష్యత్తులో చేపట్టే పనులు, స్టేడియాల నిర్మాణం, టోర్నమెంట్ల నిర్వహణపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఎన్నికకు మాజీ ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని మాట్లాడుతూ.. తమపై కార్యవర్గం ఉంచిన నమ్మకాన్ని నిలబెడతామని చెప్పారు. రాబోయే మూడేళ్లలో ఏసీఏ ద్వారా క్రికెట్ అభివృద్ధికి, స్టేడియాల్లో మౌలికవసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏపీకి చెందిన క్రికెట్ క్రీడాకారులు అంతర్జాతీయ మ్యాచుల్లో, ఐపీఎల్‌లో ఆడే విధంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అందుకు కావాల్సిన సపోర్టింగ్ స్టాఫ్, కోచ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖపట్నం స్టేడియంలో జరుగుతున్న ఏపీఎల్ సీజన్-4 విజయవంతంగా జరుగుతుందన్నారు. ఏసీఏ ప్రతిష్ఠ మరింతగా పెంచే విధంగా కృషి చేస్తామని కేశినేని చిన్ని హామీ ఇచ్చారు.

# శ్రీకృష్ణుడు చూపిన బాటలో ప్రతిఒక్కరూ నడవాలి: నారా లోకేశ్

అమరావతి: శ్రీకృష్ణుడు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇవాళ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు శ్రీకృష్ణుడు అవతరించిన పర్వదినమని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని ఆనందంగా తీర్చిదిద్దుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

మరోవైపు మాజీ ప్రధాని వాజ్‌పేయీ వర్ధంతి సందర్భంగా లోకేశ్ ఘన నివాళులర్పించారు. నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు కట్టుబడిన వ్యక్తి వాజ్‌పేయీ అని కొనియాడారు. కష్టాలను ఓర్పుతో భరిస్తూ అద్భుతమైన దార్శనికత ప్రదర్శించారన్నారు. " ఆర్థిక, మౌలిక సంస్కరణలతో దేశ రూపురేఖలు మార్చారు. తనదైన ప్రసంగాలతో అందర్నీ మంత్రముగ్ధుల్ని చేసేవారు. ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు స్మరించుకుందాం." అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## దేశంలో పేదరికం తగ్గితే.. ఉచితంగా ఆహార ధాన్యాల పంపిణీ ఎందుకు?: సీపీఐ రామకృష్ణ



రాజమహేంద్రవరం: దేశంలో పేదరికం తగ్గిందని ప్రధాని మోదీ తన స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో ప్రస్తావించారని, అదే నిజమైతే 50 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాల పంపిణీ ఎందుకు చేపడుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ప్రశ్నించారు.

స్వాతంత్ర్య సంగ్రామంలో కాంగ్రెస్, సీపీఐలు తిరుగులేని పాత్ర పోషించాయన్నారు. ఆర్ఎస్ఎస్‌కు స్వాతంత్ర్య సంగ్రామంతో ఎలాంటి సంబంధం లేదు, కానీ, ఆ సంస్థను ప్రధాని ప్రశంసించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఏపీలో మహిళలకు ఉచిత బస్సు సేవలను తమ పార్టీ స్వాగతిస్తోందన్నారు. ఆర్టీసీలో 3 వేల కొత్త బస్సులు కొనుగోలు చేసి మహిళలకు ఉచిత ప్రయాణం సాఫీగా సాగేలా చేయాలని సూచించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలర్పించిన ఆజాద్ చంద్రశేఖర్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు పేర్లు ప్రధాన ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు.

"పోలవరం ప్రాజెక్టు ఎత్తు 47.72 అడుగుల మేర కేంద్ర ప్రభుత్వం నిర్మించాలి. 196 టీఎంసీల నీరు నిల్వ చేయాలి. పోలవరం నిర్వాసితులకు పరిహారం పంపిణీ, ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టులో ప్రైవేటు వ్యక్తులు జోక్యం చేసుకుంటే సీపీఐ చూస్తూ ఊరుకోదు. రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ప్రభుత్వ రంగ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలి. ప్రభుత్వ ఆధ్వర్యంలోని కళాశాలల్లో నాణ్యమైన విద్య బోధించేలా చర్యలు తీసుకోవాలి" అని రామకృష్ణ డిమాండ్ చేశారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా?: కేటీఆర్



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా? అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పలు ప్రశ్నలు సంధించారు. "ఎన్నికల వేళ అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై విమర్శలు చేస్తున్నారు. 24 గంటల్లో భాజపా నేతలు ఎన్డీఎస్ఏను దించి భారత రాష్ట్ర సమితిపై బురదజల్లారు. కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై భాజపా నేతలు మౌనంగా ఉన్నారు. పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించట్లేదా? మేడిగడ్డలో 2 పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్, భాజపా నేతలకు పోలవరాన్ని కూలవరం అనే ధైర్యం ఉందా?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

## అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పని చేయాలి: మంత్రి పొన్నం

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, అందుకు తగిన విధంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ

# రజనీకాంత్ స్టైలే వేరు

మొదటి పేజీ తరువాయి

వెండితెరపై 'సూపర్ స్టార్ రజని' అని -టైటిల్ కనిపించగానే థియేటర్లు ఏ విధంగా మార్మోగుతాయో పలుమార్లు చెన్నైలో చూశా. తరాలు మారుతున్నా సినీ ప్రియుల్లో ఆ ఆనందోత్సాహాల వన్నె తగ్గలేదు. ఆ స్థాయి అభిమానులను దక్కించుకున్న కథానాయకుడు రజనీకాంత్. నటుడిగా అయిదు దశాబ్దాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. సినీ జీవితంలో స్వర్ణోత్సవం చేసుకుంటున్న సూపర్ స్టార్ రజనీకాంత్‌కి హృదయ పూర్వక శుభాకాంక్షలు. ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది. ప్రతినాయక పాత్ర పోషించినా, కథానాయకుడిగా మెప్పించినా తనదైన స్టైల్‌ను చూపించి ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారు.ఆయన నడకలో, సంభాషణలు పలకడంలో, హావభావ విన్యాసంలో ప్రత్యేకతను చూపిస్తారు. రజనీకాంత్‌స్టైల్‌కి నవతరం ప్రేక్షకుల్లోనూ అభిమానులున్నారు. నటు-డిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజనీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని ఆకాంక్షిస్తున్నాను. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు అందించాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

# 'ఓట్ల చోరీ' ఆరోపణలు.. చెక్ పెట్టేందుకు సిద్ధమైన ఈసీ?




ఇంటర్నెట్ డెస్క్: కర్ణాటక, బిహార్ సహా దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఓట్ల చోరీ ఆరోపణల వేళ.. ఈ నెల 17న మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. బిహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటు అధికార యాత్ర'ను ప్రారంభించనున్న రోజే ఈ సమావేశం ఏర్పాటుకు ముందుకు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలో తప్ప.. ఇతర అంశాలపై ఎన్నికల సంఘం అధికారికంగా విలేకరుల సమావేశం నిర్వహించడం చాలా అరుదు. ఆదివారం నిర్వహించనున్న ప్రెస్ కాన్ఫరెన్స్ వెనుక అసలు కారణాన్ని వెల్లడించనప్పటికీ.. కొంతకాలంగా ఈసీపై వెల్లువెత్తుతున్న ఆరోపణలకు సంబంధించినదని అధికారులు తెలిపారు. ప్రతిపక్షాలు 'ఓటు చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని ఈసీ ఇప్పటికే తప్పుపట్టింది. తప్పుడు కథనాలకు కారణమయ్యే ప్రచారాన్ని చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది.

ఓట్ల చోరీపై 'లాపతా ఓటు' టైటిల్‌తో వీడియో

బిహార్‌లో ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ఓట్ల చోరీపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్లు చోరీకి గురయ్యాయని రాహుల్ గాంధీ ఇటీవల ఆరోపించారు. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్ల చోరీ జరిగిందన్నారు. ఈ ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరింది. లేనిపక్షంలో దేశానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ పరిణామాల నడుమే కీలక సమావేశానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.

## దేశ విభజనపై ఎన్‌సీఈఆర్‌టీ పాఠం..విమర్శించిన కాంగ్రెస్




దేశ విభజన సమయంలోని భయానక పరిస్థితులను వివరిస్తూ..నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ విద్యార్థుల కోసం ఓ ప్రత్యేక మాడ్యూల్‌ను విడుదల చేసింది. ఇందులో 1947లో జరిగిన దేశ విభజన కు ఒక వ్యక్తి మాత్రమే కారణం కాదని..ఇందులో ముగ్గురి పాత్ర ఉందని పేర్కొంది. విభజనకు పట్టుబట్టిన ముస్లిం లీగ్ అగ్రనేత మహమ్మద్ అలీజిన్నా, దానికి అంగీకరించిన కాంగ్రెస్, అమలు చేసిన లార్డ్ లూయిస్ మౌంట్ బాటన్ అని తెలిపింది. ఈ విభజన వల్లే భారత్‌కు కశ్మీర్ సమస్యగా మారిందని..నాటి నుంచి కశ్మీర్‌ను పాక్ మార్గంగా చేసుకొని దేశంపై పలు ఒత్తిడులను తీసుకురావడానికి ఉపయోగించుకుంటోందని ఆరోపించింది. 1947లో జరిగిన భారత్ పాకిస్థాన్ విభజన సమయంలో ప్రజల బాధ, బాధితుల వేదనలను గుర్తు చేసుకుంటూ ఏటా ఆగస్టు 14న కేంద్ర ప్రభుత్వం నిర్వహించే 'విభజన గాయాల స్మారక దినం' గురించి ప్రస్తావించారు.

### విమర్శించిన కాంగ్రెస్

అయితే చరిత్రలో జరిగిన అసలు విషయాలు తెలియజేయకుండా వక్రీకరించారని కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవం%) సీనియర్ నేత పవన్ ఖేరా ఆరోపించారు. దేశంలోని లౌకికవాదాన్ని నిర్మూలించాలని చూస్తున్న ఆర్ఎస్ఎస్ ఈ దేశానికి చాలా ప్రమాదకరమని అన్నారు.

కాగా గతేడాది తొమ్మిది నుంచి 12వ తరగతులకు సంబంధించిన సిలబస్‌లో అనేక అంశాలను ఎన్‌సీఈఆర్‌టీ తొలగించిన విషయం తెలిసిందే. ఈ చర్యలను అప్పట్లో కాంగ్రెస్ వ్యతిరేకించింది. విద్యార్థులకు అసలైన చరిత్ర గురించి చెప్పకుండా..సిలబస్‌ను కాషాయీకరణ చేస్తున్నారంటూ ఆరోపించింది.

## తూర్పు మధ్య బంగాళాఖాతంలో రుతుపవనాల ద్రోణి.. ఉత్తర, దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు



విశాఖపట్నం: ఒడిశా-ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య అల్పపీడనం బలహీనపడిందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. విశాఖ మీదుగా తూర్పు మధ్య బంగాళాఖాతంలో రుతుపవనాల ద్రోణి కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో ఆదివారం ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. ఉత్తరాంధ్రలోని అన్ని పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్టు చెప్పారు. ఈ రోజు పార్వతీపురం మన్యం జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్, ఆదివారం విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయనున్నట్లు విశాఖ వాతావరణ కేంద్రం అధికారిణి

## పోలవరం విలీన మండలాల మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం లేకపోవడంతోవిచారం వ్యక్తంచేస్తున్నమహిళలలు.

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 16 బ్యూరో చీఫ్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన సందర్భంలో భద్రాచలం నియోజకవర్గం లోని గ్రామాలు, ముఖ్యంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారు వేంచేసియున్న దివ్య క్షేత్ర మైన భద్రాచలం పట్టణం తీవ్రంగా నష్టపోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో భద్రాచలం నియోజకవర్గంలో 8మండలాలు ఉండేవి2 రాష్ట్రాలుగా విభజన జరిగిన పిమ్మట భద్రాచలం పట్టణంతో పాటు కేవలం 4 మండలాలు మాత్రమే తెలంగాణలోకి వచ్చాయి భద్రాచలం పట్టణం లో కూడా కొంత భాగం ఎ.పిలో కలసి నష్టపోవడం జరిగింది. అలాగే ఉన్న నాలుగు మండలాలలో కూడా వాజేడు, వెంకటాపురం ఈ రెండు మండలాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




నుండి ములుగు జిల్లాలో కి మార్పు చేయడం జరిగింది. దీనివల్ల భద్రాచలం వ్యాపారాత్మకంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటోంది. భద్రాచలంతో విడదీయలేని అవినాభావ సంబంధాలు ఉన్నవిలీన మండలాలైన ఎటపాక, కూనవరం, చింతూరు, వి ఆర్ పురం మండలాల ప్రజలు నియోజకవర్గ, జిల్లా కేంద్రాలు దూరం కావడంతో విలీన గ్రామాల ప్రజలు తీవ్ర కష్టనష్టాలకు గురవుతున్నారు. ఈ కారణంగానే విలీన మండల ప్రజలు తమను భద్రాచలంలో కలుపుతూ తెలంగాణ రాష్ట్రం గా గుర్తించాలని ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేయడం కూడా జరుగుతోంది. ఇది ఇలా ఉండగా మూలిగే నక్కపై తాటిపండు పడ్డ విధంగా విలీన మండలాల మహిళలకు ఏపీ ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత బస్సు రాయితీ లేకపోవడం గోరుచుట్టు పై రోకలిపోటులా బాదిస్తోంది. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు కాబట్టి ఉచిత బస్సు సౌకర్యం మీకు లేదని ఆర్టీసీ వారు చెబుతున్నట్లు తెలుస్తోంది. ఏపీ ప్రభుత్వం పునరాలోచన చేసి ఇబ్బందులలో ఉన్న విలీన మండలాల మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## మాజీ ప్రధాని వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బిజెపి నాయకులు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.16) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మండల సీనియర్ నాయకులు ఉదయ్ ఆద్వర్యంలో నిర్వహించిన భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి వర్ధంతి కార్యక్రమంలో భాగంగా కోర్రేముల నారపల్లి చౌరస్తా వద్ద వాజ్ పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,మాజీ ఎంపీపి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతాలకు చివరి



వరకూ కట్టుబడిన వ్యక్తి వాజ్ పేయి.తనకు ఎదురైన అన్ని కష్టాలను ఓర్పుతో భరిస్తూ అద్భుతమైన దార్శనికత ప్రదర్శించారు. ఆర్థిక, మౌలిక సంస్కరణలతో దేశ రూపురేఖలు మార్చారు. వాజ్ పేయి దూరదృష్టి కారణంగా దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేసేందుకు పటిష్టమైన పునాది ఏర్పడింది.పార్లమెంట్ లోపలా వెలుపలా తనదైన ప్రసంగాలతో అందరినీ మంత్రముగ్ధులను చేసేవారు.ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందాం అని కార్యకర్తలకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రమేష్ నాయుడు,కోర్రేముల గ్రామ శాఖ అధ్యక్షులు జగదీష్ గౌడ్,నాగరాజు,పోచారం మున్సిపల్ బిజెపి నాయకులు బిక్షపతి గౌడ్,గుండె నరేష్,రావుల శ్రీకాంత్,జానకి రామ్,నవిన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.16) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా త్రైత సిద్ధంతాము వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ముందుగా అందరికి శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలుపుతూ చేతవెన్న ముద్ద చెంగల్వపూదండ,బంగారు మొలతాడు పట్టుదట్టి సందె తావీదులు సరిమువ్వ గజ్జెలు చిన్ని కృష్ణ నిన్ను చేరికొలుతు.కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి,సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారు.శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడతారు.ఊయల కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహమును పడుకోబెట్టి



ఊపుతూ రకరకాల పాటలు,కీర్తనలు పాడతారు. పుర వీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు.అందుకే ఈ పండుగని 'ఉట్ల పండుగ' లేదా 'ఉట్ల తిరునాళ్ళు' అని పిలుస్తారు. భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం,కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పింది. కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఇదని కూడా వివరించింది. దుష్టశిక్షణ..శిష్ట రక్షణ... అన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేశారు కృష్ణభగవానుడు. మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన.మహా భాగవతం కథలను విన్నా,దృశ్యాలను తిలకించినా జీవితానికి సరిపడా విలువలెన్నో బోధపడతాయి. ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహెూన్నత వ్యక్తిత్వానికి,ఆయన లీలలకు అద్దం పడుతోంది. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు.వివిధ రూపాల్లో,సంప్రదాయాలతో భక్తిప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంప్రదాయాలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైసయ్య, కేస్కార్, భాస్కర్ ,శ్రీ కృష్ణ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ పనులకు 80 లక్షల రూపాయలు సాంక్షన్ చేపించిన మైనంపల్లి హనుమంతరావు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 16**

మల్కాజిగిరి:- మౌలాలి డివిజన్లోని షఫీ నగర్, సదుల్లా నగర్ లో కాలనీవాసులు డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు కోసం వాటి పనులు మంజూరు కోసం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారినికలిసి పదిపన్నెండు కాలనీలా సంబంధించిన ఈ డ్రైనేజ్ సమస్యను అన్నగారికి క్షుణ్ణంగా వివరిస్తూ వారి సమస్యకు పరిష్కరించాల్సిందిగా కోరడం జరిగింది వెంటనే అన్నగారు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడడం ముఖ్యంగా ఎమ్మార్వో గారితో తక్షణమే ఆ డ్రైనేజ్ లకు సంబంధించిన భూమిని కేటాయించాలని మరియు డి ఈ గారితో పనులు ప్రారంభించాలని చెబుతూ వాటికి సంబంధించిన ఫండ్స్ రిలీజ్ కొరకు దాదాపుగా 80 లక్షల రూపాయలను కమిషనర్ తో మాట్లాడి సాంక్షన్ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకన్న హమీద్ చంద్రకాంత్ షకీల్ ఫైసల్ చరణ్ మల్లేష్ ప్రేమ్



ఇర్ఫాన్ మరి ఇతర నాయకుడు పాల్గొనడం జరిగింది. కాలనీవాసులు షేక్ ఫజిలుద్దీన్ అన్వర్ మహమ్మద్ బసిరుద్దీన్, జుబేర్ యూసుఫ్ సమీ షాబుద్దీన్ ఉస్మాన్ ఖాద్రీ మహమ్మద్ అఫ్సర్దీన్, బాబుమియా, ఖాజా ఫైజుద్దీన్ మహమ్మద్ అబ్దుల్ రహీం అశ్రహుస్సేన్ హమీద్ ఫాసియుద్దిన, సయ్యద్ వసీం మరియు ఇతర కాలనీ వాసులు రావడం జరిగింది.

## భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యం లో అప్రమత్తంగా ప్రజలు ఉండాలి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.



**జనసముద్రం న్యూస్ (ప్రతినిధి హుస్సేన్)**

జగిత్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో వరద ప్రభావిత పరిస్థితులను జిల్లా పోలీస్ అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు. స్థానిక పోలీస్ అధికారులు గోదావరి నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, వాగులు, వంతెనలు ప్రధాన రహదారులను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు

## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.16) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల పరిధిలోని మహాదేవపూర్ గ్రామంలోని (అక్కన్న మాదన్న దేవాలయం) శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం రోజున శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కనుల పండుగగా జరిగాయి.ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పంజాల రామాంజనేయులు గౌడ్,మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ కావాడపు శివారెడ్డి,దండెం ప్రభాకర్,బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధుల, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సునీతకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిజెయు జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.16) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట:-**



మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి జన్మదిన సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా. వారితోపాటు జర్నలిస్టు బురాన్, మల్లేష్, నరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు దొంగలను అరెస్టు చేసిన జిల్లా పోలీసులు.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్**




జగిత్యాల జిల్లా ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసిన జగిత్యాల రూరల్ పోలీసులు వారి నుంచి 12 తులాల బంగారం, ఒక కారు, రూ.15 వేల నగదు, 3 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించిన జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ నేరస్థులు. వనం పాపయ్య, వనం రాము, దాసరి రవిని అరెస్ట్ చేసిన పోలీసులు జగన్నాథం కృష్ణ అనే నిందితుడు పరారిలో ఉండగా వెతుకుతున్న పోలీసులు

## దుర్గ భవానీ అమ్మ వారి ఆలయంలో వెలిచాల రాజేందర్ రావు దంపతుల ప్రత్యేక పూజలు

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 16 కరీంనగర్**



కరీంనగర్ రూరల్ మండలం నగునూరు గ్రామంలో ఉన్న దుర్గ భవానీ అమ్మ వారి ఆలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు.. రేఖ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శివ లింగానికి అభిషేకం చేయించారు. రాజేందర్ రావు.. రేఖ దంపతుల పేర్లు.. గోత్ర నామాలపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆర్ష కిరణ్ మై మల్లేశం, మూల రవీందర్ రెడ్డి, ఆకుల ఉదయ్, బట్టు వరప్రసాద్, గుమ్మడి రాజకుమార్, కొలగాని అనిల్,గండి శ్యామ్, అనంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చొరవతో మూడు గ్రామాలకు బస్సు ఏర్పాటు

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 16 కరీంనగర్**



కమలాపూర్ మండలంలోని శనిగరం, మాదన్నపేట, గూనిపర్తి గ్రామాల ప్రజలు హనుమకొండకు వెళ్లేందుకు నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే కి తెలియజేశారు.ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్వయంగా పరకాల డిపో మేనేజర్ ను కలిసి మాట్లాడారు.దాంతో పరకాల నుంచి హన్మకొండకు వెళ్లే బస్సులు ఇకపై ఈ మూడు గ్రామాల మీదుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.డిపో మేనేజర్ కూడా సానుకూలంగా స్పందించి, సోమవారం రోజు ఆయా గ్రామాలకు వెళ్లి రూట్ మ్యాప్ పరిశీలించి బస్సులను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

## నూతన డాక్యుమెంట్ రైటర్ కార్యాలయం ప్రారంభోత్సవం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.16) జనసముద్రం న్యూస్**




ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అవుషాపూర్ గ్రామానికి చెందిన డొంకెని అరవింద్ గౌడ్ ఘట్కేసర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద నూతన డాక్యుమెంట్ రైటర్ కార్యాలయమును ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అవుషాపూర్ మాజీ వార్డ్ సభ్యులు డొంకెని శంకర్ గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు మచ్చేందర్ రెడ్డి,చిలుకమరి మహేష్,కాసుల వెంకటేష్,డొంకేని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అధికారికంగా స్వాతంత్ర్య సమర యోధుడు డా సర్దార్ గౌతు లచ్చన్న 116 వజయంతోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





**జన సముద్రం చిత్తూరు ఆగస్టు 17**
స్వాతంత్ర్య సమర యోధుడు డా " సర్దార్ గౌతు లచ్చన్న 116 వజయంతోత్సవం ప్రభుత్వ అధికారికంగా చిత్తూరు కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన సర్దార్ గౌతు లచ్చన్న చిత్ర పటానికి జయంతోత్సవం జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేసి పూజలు నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరిగింది. ఈకార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దుగ్గుమళ్ల ప్రసాద్, చిత్తూరు శాసనసభ్యులు శ్రీ గురజాల జగన్ మోహన్, పూతలపట్టు శాసన సభ్యులు కలికిరి మురళీ మోహన్ మాజీ యం.యల్.సి.శ్రీ దొరబాబు, జిల్లా టిడిపి అధ్యక్షులు %ద% రాష్ట్ర వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ సి.ఆర్.రాజన్ గారు,చుడ చైర్మన్ కటారి హేమలత గారు, చిత్తూరు నగర మేయర్ ఆముదగారు, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్ గారు, పాల్గొని గౌతు లచ్చన్న చిత్రం పటానికి నివాళులు అర్పించారు. చిత్తూరు యం.యల్.ఎ శ్రీ గురజాల జగన్ మోహన్ గారు గౌడ్ సంఘం నేతలు అభ్యర్థనమేరకు గౌతు లచ్చన్న గారి విగ్రహం చిత్తూరు నగరంలో ఏర్పాటు కు,గౌడ్ కమ్యూనిటీ భవనము, గౌడ్ హాస్టల్ ఏర్పాటు కు స్థలం మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఈడిగ గౌడ్ సంఘం అధ్యక్షులు మద్దిలేటి క్రిష్ణమూర్తి గౌడ్, చిత్తూరు జిల్లా టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజ గౌడ్, చిత్తూరు జిల్లా ఈడిగ గౌడ్ సంఘం ప్రధాన కార్యదర్శి తుమ్మల గోపి గౌడ్, చిత్తూరు నగర ఈడిగ గౌడ్ సంఘం అధ్యక్షులు అపరాల వినోద్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బుసా జనార్ధన్ గౌడ్, యాలపల్లి ధీనదయాళగౌడ్, గీత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నీరజాక్షులు గౌడ్, కొత్తపల్లి రెడ్డెప్ప గౌడ్, తారక్ గౌడ్, దొరబాబు గౌడ్, మండల గౌడ్ సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు గౌడ్ సంఘీయులు పాల్గొన్నారు.

# వైభవపేతంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి విశేష పూజలు....

- పవన పుత్రుడా... పాహిమాం పాహిమాం.
- భక్తులు స్వామి వారిని శరణు శరణు అంటూ వేడుకలు.





**కుందుర్పి, ఆగస్టు 17 జనసముద్రం:**
వైభవ్వేతంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి , అంజనీ పుత్రుడికి విశేష పూజలు నిర్వహించారు. శనివారం స్వామివారికి ప్రీతికరమైన మూడవ శనివారం రోజు సందర్భంగా. మండల కేంద్రమైన కుందుర్పిలో వెలిసిన అతి పురాతన ఘన చరిత్ర కలిగిన శ్రీవారికి అర్చకుడు,ఎ, సుబ్రహ్మణ్యం మంత్రోచ్చారణ నడుమ విశేష పూజలు చేపట్టారు. దక్షిణ భారతదేశంలో మరెక్కడ లేని విధంగా భిన్నంగా ఇక్కడ శివలింగం పానిమట్టం పైన ఏకశాల విగ్రహం పైన మూలవిరాట్ విష్ణు అవతారంలో ఆవిర్భావించిన శ్రీ లక్ష్మి,ఆది లక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి ముగ్గురు ను నల్లటి ఒకే రాతితో వెలిసేలా ప్రతిష్టించిన విషయం విదితమే . ఆదిలక్ష్మి లక్ష్మీ సమేత ఐదు అడుగుల నెలువెత్తు విగ్రహం అప్పటి కళాకారులు ఒకే రాత్రి పై లింగోద్భా రూపంలో వెలసేలా పానిమట్టంపై సుందరంగా వెలసడం ఇక్కడ విశేషంగా చెప్పుకోవచ్చు. ఈ స్వామివారికి వివిధ రకాల పూలమాలలతో శోభాయ మానంగా చూపరులను విశేషంగా అలరించేలా అలంకరించాడు అర్చకుడు. భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రాంగణంలో వెలసిన నాగదేవతలకు భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లక్ష్మి వెంకటేశ్వర ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా పచ్చటి తోరణాలతో సుందరంగా అలంకరించారు. వివిద గ్రామాల ప్రజలు విచ్చేసి శ్రీవారిని దర్శించుకుని స్వామి అనుగ్రహం పొందారు. అదేవిధంగా కోటోలో వెలిసిన అంజనా ఆలయంలో, బెస్తరపల్లి గ్రామ చివరన వెలిసిన అన్నాలపురి అంజన్న ఆలయంలో భక్తులు సందర్శించి స్వామివారికి పూజలు చేపట్టి, భక్తులు నియమనిష్టితో భక్తి బావంను చాటుకున్నారు. పవని పుత్రుడా పాహిమాం పాహిమాం అంటూ శరణు శరణు అంటూ వేడుకున్నారు అనంతరం భక్తాలు తీర్థప్రసాదాలను నిర్వాహకులును పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొన్నారు.

# 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్.





**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 17.**
స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గురుకుల డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన ప్రిన్సిపల్ నయీం భాను. ఈ సందర్భంగా మాట్లాడుతూ సరైన వ్యక్తిత్వ నిర్మాణంతో దేశ శ్రేయస్సు కొరకు పాటుపడాలని స్వాతంత్ర పోరాట యోధులను వారి త్యాగాలను స్మరించుకోవాలని విద్యార్థులకు సందేశం అందించారు. ఈ సందర్భంగా ఎన్ సి సి కెప్టెన్ మరియు అసిస్టెంట్ ప్రిన్సిపల్ విజయకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మార్చ్ ఫాస్ట్ విశేషంగా ఆకట్టుకుంది. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, పోటీలలో గెలుపొందిన ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు. ఎన్ స్ స్ ప్రోగ్రాం ఆఫీసర్ షేక్ మొహమ్మద్ భాష మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ప్రతి ఫలమే నేడు స్వతంత్రమైన జీవన మని కొనియాడుతూ ఈ కార్యక్రమానికి విద్యార్థులను ఫిజికల్ డైరెక్టర్ రామకృష్ణ ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటూ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక , అధ్యపకేతర సిబ్బంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాలోని సమస్యలపై విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.

- ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో త్రాగునీటి సౌకర్యాల పట్ల త్వరితగతిన స్పందించాలి.
- గ్రామాల్లో త్రాగునీటి బోర్లకు విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వాలి
- సర్వసభ్య సమావేశంలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్





**జన సముద్రం చిత్తూరు ఆగస్టు 17**
గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సమస్యల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తెలిపారు. శనివారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ సీఈవో రవికుమార్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం జాయింట్ కలెక్టర్ విద్యాధరి, జడ్పీ చైర్ పర్సన్ శ్రీనివాసులు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం మరియు జడ్పీటీసీలు ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు జిల్లా ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు త్రాగునీటి సౌకర్యాల పట్ల అనేక. ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన బోర్లకు చాలా వరకూ విద్యుత్ కనెక్షన్స్ లేదని, అయితే వీటిపై విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కనెక్షన్స్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో సమస్యల పట్ల అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆయన తెలియజేశారు.

# బీజేపీ జిల్లా ఉప అధ్యక్షులు గా పట్నం శ్రీను నియామకం



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు శ్రీ ఉట్కూర్ అశోక్ గౌడ్ గారు ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు గా నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ గారు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి గారు ఉన్నారు, నాయొక్క నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సుమంగల్ ఫంక్షన్ హాల్ లో శ్రీకృష్ణ జన్మ దిన వేడుకలు..



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఇస్కాన్ ఆధ్వర్యంలో బోనగిరి సుమంగళి ఫంక్షన్ హాల్ నందు వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ రాధాకృష్ణులని దర్శించుకుని ఎంతో సంతోషించాను రాధాకృష్ణసేవ కార్యక్రమం చాలా అమూల్యమైనది మనసులో చంచలమైన ఆలోచనలకు మనశ్శాంతి కలుగును మరియు అందరు కూడా రాధాకృష్ణుని ఆశీర్వాదంతో సుభిక్షంగా సంతోషంగా ఆనందంగా ఉండాలని అన్నారు కావున ఈ కార్యక్రమంలో రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి నాగభూషణం యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ రాష్ట్ర వైశ్య సత్రాల ట్రెజరర్ బెల్దేవెంకటేష్ జిల్లా వెంకటరమణ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్ ఘట్టాన్ని వ్యాపారవేత్త కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు దారిపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీ వారి క్షేత్రం.







**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 16 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం నాడు భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి కి ప్రీతికరమైన రోజు కావడంతో వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు.దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం ,అవినేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్లు కౌంటర్లు, కళ్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు, నిత్య అన్నదాన విభాగాలు భక్తులతో పోటెత్తాయి. స్వామివారి నిత్య కళ్యాణం లో 190 జంటలు పాల్గొన్నారు. భక్తులు గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి. రాత్రి వరకు క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగింది.. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఆలయ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

# పేదవాడి ఇందిరమ్మ ఇళ్లకు, మొదటి విడత ఇల్లు బిల్లు మంజూరు



**బోనకల్, మధిర నియోజవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, ఆగస్టు 17:**
మండలంలోని ముష్టికుంట్ల గ్రామం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి షేక్ మౌలా, షేక్ బాబు, సయ్యద్ బాబు చేరడం జరిగింది. అదేవిధంగా స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోడగరాలను అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదవాళ్ళకి ఇందిరమ్మ ఇల్లు కల నెరవేరింది. ఇందిరమ్మ ఇల్లు బేస్ మట్టం లెవెల్ పూర్తయిన సందర్భంగా ఎస్సీ కాలనీ పెద్దిపాక అంబేద్కర్ కు మొదటి విడత బిల్లు మంజూరి అయినది. బట్టి విక్రమార్క, రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ, అంబేద్కర్ ఆనందం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో బంధం వెంకటేశ్వర్లు, డాక్టర్ నాగేశ్వరావు, మండల మైనార్టీ అధ్యక్షుడు షాజహాన్, గ్రామ కమిటీ నెంబరు షేక్ ముస్తఫా, బంధం శీను, బాబు, షేక్ రఫీ, మీరా సాహెబ్, రంజాన్, హకీమ్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జయన్న ను అభినందించిన యస్.ఐ....



**కసాపురం టి.పి.వెంకటస్వామి. కుందుర్పి , ఆగస్టు 17 జనసముద్రం**
కుందుర్పి మండలంలోని యర్రగుంట గ్రామ వాసైన గుంతకల్లు పట్టణంలో ఉన్న యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ బాబు, డైరెక్టర్ పి.జయన్న శనివారం కసాపురం ఆంజనేయ స్వామి దర్శనానికి వెళ్ళిన సందర్భం లో అక్కడ ఉన్న యస్.ఐ.వెంకటస్వామి వారిని జయన్న మర్యాద పూర్వకంగా కలిశారు.ఎక్కడో మారుమూల కుందుర్పి మండలం, యర్రగుంట గ్రామం నుంచి వచ్చి గుంతకల్లులో ఎక్కడికి వచ్చి అనేక మంది పేద విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ను అందిస్తూ స్వయం ఉపాధి వైపు అడుగులు వేయిస్తూ ,అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నందుకు ఆయన ను ఎస్ఐ, గతంలో కుందిర్పిలో పనిచేసిన వెంకటస్వామి అభినందించారు. పోలీస్ యస్,ఐ అధికారికి సామాజిక సేవకుడు జయన్న కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతి వేడుకలు

- నివాళులర్పించిన ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.16) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించిన ఘట్కేసర్ బిజెపి మున్సిపల్ నాయకులు,కార్యకర్తలు.ఈ సందర్భంగా అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ నిష్కలంక దేశభక్తుడు,యావత్ జీవితాన్ని భారత మాత సేవకే అంకితం చేసిన మహనీయుడు,భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నేటి భారతీయ జనతా పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ఆరాధ్య దైవంగా భావించె మాననీయ శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి బాటలోనే నడుస్తూ పార్టీ ని మరింత బలోపేతం చేస్తామని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పల్లె మధు,కిసాన్ మోర్చ సగ్గు మోహన్ రావు,మున్సిపల్ ఉపధ్యక్షులు పాడిగం వీరేషం,సీనియర్ నాయకులు దేశం అభిమన్యు,పల్లె ఆంజనేయులు,కట్ట మధుసూదన్ రెడ్డి,భాను ప్రకాష్ సహా కోశాధికారి పవన్ సింగ్,బూత్ అధ్యక్షులు ప్రవీణ్,హర్ష తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరంజీవి బర్త్‌డేకు విశ్వంభర టీజర్ విడుదల?

## ఆసక్తిగా ఎదురు చూస్తున్న అభిమానులు




మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. అందులో విశ్వంభర భారీ బడ్జెట్ తో వస్తోంది. వశిష్ట డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాను సోషియో ఫాంటసీ థ్రిల్లర్ గా తీసుకొస్తున్నారు. జెట్ స్పీడ్ తో షూటింగ్ జరుగుతోంది. త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా నుంచి భారీ అప్డేట్ రాబోతోంది. మూవీ టీజర్ ను ఇప్పటికే కట్ చేసినట్టు- తెలుస్తోంది. ఆగస్టు 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు- తెలుస్తోంది. త్వరలోనే రిలీజ్ డేట్ ను ప్రకటించబోతున్నారు. ఇప్పటికే ఆర్ ఆర్ కూడా కంప్లీట్ అయిపోయిందంట. గతంలో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ పై కొన్ని విమర్శలు వచ్చాయి. వీఎఫ్ ఎక్స్ వీక్ గా ఉందనే ప్రచారం జరిగింది. అందుకే ఈసారి ఎలాంటి విమర్శలకు తావు లేకుండా చూస్తున్నారంట.

వశిష్ట అన్నిరకాల జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే మెగా ఫ్యాన్స్ మెచ్చే విధంగా టీజర్‌ను కట్ చేయించినట్టు తెలుస్తోంది. చిరంజీవి కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో వస్తున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. త్రిష, అషికా రంగనాథ్ హీరోయిన్లుగా చేస్తున్నారు. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమాలో చిరంజీవి పాత కాలం నాటికి వెళ్లే సీన్స్ కూడా ఉంటయాంటున్నారు. వింటేజ్ చిరు లుక్ గురించి ఇప్పటికే చర్చ జరుగుతోంది. కాబట్టి చిరంజీవి లుక్ ఈ సినిమాలో మరింత ఇం-టె-స్ట్ ను పెంచే అవకాశాలు ఉన్నాయి. ఈ టీజర్ తో మెగా ఫ్యాన్స్ ను సంతృప్తి పరిచేసి మూవీపై భారీగా అంచనాలు పెంచాలని చూస్తున్నారు. సెప్టెంబర్ లోనే మూవీ రిలీజ్ అవుతుందనే టాక్ మొన్నటి వరకు నడిచింది. కానీ ఇప్పుడు అక్టోబర్ కు షిఫ్ట్ అయిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

# త్వరలో ఆఫ్రికాకు రాజమౌళి

## అక్కడే కీలక సన్నివేశాల చిత్రీకరణ



మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాపై ఆసక్తికరమైన అప్‌డేట్స్ వచ్చాయి. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి స్వయంగా ఈ సినిమా గురించి కొన్ని విషయాలు వెల్లడించారు. కేవలం కొన్ని ప్రెస్ మీట్‌లు లేదా అప్‌డేట్స్ ద్వారా సినిమా కథాంశాన్ని పూర్తిగా వివరించలేమని రాజమౌళి స్పష్టం చేశారు. సినిమా గురించి అప్పటికప్పుడు ఏది అప్‌డేట్ ఇవ్వాలో అదే ఇస్తామని తెలిపారు. దక్షిణాఫ్రికాలో ఇటీవల జరిగిన అల్లర్ల కారణంగా అక్కడ ప్లాన్ చేసిన షూటింగ్ వాయిదా పడింది. సెప్టెంబర్ రెండో వారంలో సౌత్ ఆఫ్రికాలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ ఆలస్యం కావడంతో, ఈ మధ్య హైదరాబాద్‌లోనే హీరోయిన్‌తో కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ప్రస్తుతం షూటింగ్స్ నిలిచిపోయిన నేపథ్యంలో సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ కోసం బిజీగా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో మునిగి పోయారు రాజమౌళి. ఈ క్రమంలో బాడీ ట్రాన్స్ఫర్మేషన్ మీద మహేష్ ఫోకస్ పెట్టాడు. ఈ సినిమా మహేష్ బాబు కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, రాజమౌళి స్థాయికి తగ్గట్టుగా భారీ బడ్జెట్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో తెరకెక్కుతుందని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబుతో పాటు- పృథ్వీ రాజ్ సుకుమారన్ తో పాటు- ప్రియాంక చోప్రా కీలక పాత్రలలో నటిస్తున్నారు.

# త్వరలోనే నాగ్ కొత్త సినిమా ప్రకటన

చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ సరికొత్త రికార్డులు సృష్టిస్తుంటే.. కింగ్ నాగార్జున మాత్రం గట్టి కంబ్యాక్ కోసం కష్టపడుతున్నారు. 2022లో వచ్చిన బంగార్రాజు తర్వాత నాగ్ పెద్దగా హిట్ చూడలేదు. బ్రహ్మాస్త్ర హిట్ అయినప్పటికీ అది రణబీర్, అమితాబ్ బచ్చన్ ఖాతాలోకి చేరిపోయింది. ఆ తర్వాత వచ్చిన ది గోస్ట్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టగా.. నా సామి రంగా



పర్లేదనిపరచింది. కింగ్ హీరోగా కాస్త బ్రేక్ ఇచ్చి.. సపోర్టింగ్ అండ్ స్పెషల్ రోల్స్‌కు షిఫ్టయ్యారు. నాగార్జున ఇటీ-వలే ధనుష్ 'కుబేర'తో ప్రేక్షకుల్ని అలరించారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ'తో థియేటర్లలో సందడి చేస్తున్నారు. ఈ సినిమాలో నాగ్ విలన్‌గా నటించారు. అయితే కింగ్ కొత్త సినిమా విషయంలో మాత్రం క్లారిటీ- రావడం లేదు. కానీ ఇప్పటికే నాగ్ కొత్త సినిమాపై గట్టిగా కసరత్తులు చేస్తున్నారు. ఈసారి ఆయన తమిళ దర్శకుడితో మైల్‌స్టోన్ మూవీ చేయబోతున్నట్టు-గా తెలుస్తోంది. 'రా.కార్తీక్' దర్శకత్వంలో నాగార్జున సినిమా చేయబోతున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను 'కింగ్ 100' వర్కింగ్ -టైటిల్‌తో మొదలు పెట్టబోతున్నారు. తాజా అప్డేట్ ప్రకారం.. ఈ చిత్రాన్ని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 29న ప్రకటించనున్నట్లు సమాచారం. దీనికోసం ఇప్పటికే ఓ లుక్‌ను కూడా సిద్ధం చేసినట్లు- తెలుస్తోంది. అన్నపూర్ణ స్టూడియోను ప్రారంభించి 50 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను నాగ్ తమ సంస్థలోనే స్వయంగా నిర్మించనున్నారట. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటు-న్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలుకానుందని సమాచారం.

# పూజా హెగ్డేను వెంటాడుతున్న బ్యాడ్‌లక్



ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలిగిన పూజా హెగ్డే, ప్రస్తుతం సరైన హిట్ కోసం కష్టాలు పడుతున్నారు. 'అల వైకుంఠపురములో' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆమె నటించిన చాలా సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. దీంతో ఆమెకు బ్యాడ్ లక్ వెంటాడుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి.అల వైకుంఠపురములో' తర్వాత పూజా నటించిన సినిమాలు వరుసగా నిరాశ పరిచాయి. అఖిల్‌తో చేసిన 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్', ప్రభాస్‌తో చేసిన 'రాధే శ్యామ్', విజయ్‌తో చేసిన 'బీస్ట్', రామ్ చరణ్‌తో చేసిన 'ఆచార్య' సినిమాలు బాక్సాఫీస్ వద్ద చతికిలపడ్డాయి. తెలుగులోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఆమెకు కలిసి రాలేదు. 'సర్కస్' , దేవా, 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' చిత్రాలు కూడా విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రతికూల స్పందన పొందాయి. అంతేకాకుండా, తమిళ నటుడు సూర్యతో చేసిన 'రెట్రో' కూడా నిరాశనే మిగిల్చింది. తాజాగా, ఆమె స్పెషల్ సాంగ్ చేసిన 'కూలీ' చిత్రం కూడా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాలో 'మోనికా' పాటలో ఆమె డ్యాన్స్ అందరినీ మెప్పించినప్పటికీ, సినిమాలో ఆ పాట ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడంతో ప్రేక్షకులు నిరాశపడ్డారు. దీనిపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ కూడా జరిగింది. ఈ వరుస పరాజయాలు పూజా హెగ్డే కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తిరిగి ఫామ్‌లోకి రావడానికి ఆమెకు ఒక పెద్ద హిట్ ఎంత అవసరమో ఈ పరాజయాలు స్పష్టం చేస్తున్నాయి. ఆమె చేతిలో విజయ్ జన నాయగన్ సినిమా ఒక్కటే ఉంది. మరి భవిష్యత్తులో ఆమె లక్ ఎలా ఉంటుందో చూడాలి.

# బెంగాల్ ఫైల్స్ ట్రైలర్ విడుదల

ది కశ్మీర్ ఫైల్స్', 'ది తాష్కెంట్ ఫైల్స్' వంటి వివాదాస్పద చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ది బెంగాల్ ఫైల్స్. ఈ సినిమాను అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది. అభిషేక్ అగర్వాల్, పల్లవి జోషి సహనిర్మాతలుగా వ్యవహరించిన ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, గోవింద్ నామ్‌దేవ్ వంటి ప్రముఖ నటు-లు కీలక పాత్రల్లో నటించారు.




# రామయాణంలో నాది హనుమత్ పాత్ర

## చాలి చిలిపిగా, అల్లరిగా ఉంటుందన్న సన్నీ డియోల్



బాలీవుడ్ నుంచి మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో ఒకటి 'రామాయణ' దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రం 45కి పైగా భాషల్లో విడుదల కాబోతుంది. ఇక ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించబోతుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటిస్తుంది. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే తదితరులు నటించబోతున్నారు. అయితే ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు నటుడు సన్నీడియోల్. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్ర పోషిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ రోల్ చాలా సరదాగా అల్లరిగా ఉండడంతో పాటు- ఉత్సహంగా ఉంటుందని సన్నీ తెలిపాడు. నా పాత్రకు సంబంధించి త్వరలోనే షూటింగ్ ప్రారంభంకానుంది. ఇలాంటి పాత్రలు చాలా సవాలుతో కూడుకున్నవని అందులో పూర్తిగా లీనమై నటించాలని సన్నీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ అనుభూతిని పంచడానికి చిత్రబృందం నిరంతరం శ్రమిస్తోందని ఆయన తెలిపారు. హాలీవుడ్ సినిమాల స్థాయికి ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను రూపొందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రామాయణం లాంటి మహాకావ్యాన్ని ఎన్నిసార్లు తెరకెక్కించినా కొత్తగానే ఉంటుందని, ఈ సినిమాతో ప్రపంచమంతా రామాయణం గొప్పతనాన్ని మరోసారి తెలుసుకుంటుందని సన్నీ డియోల్ ధీమా వ్యక్తం చేశారు.

# అవమానించడం నా ఉద్దేశం కాదు



నటి మృణాల్ ఠాకూర్‌కు చెందిన ఓ పాత వీడియో గత కొన్ని వారాలుగా సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఆ వీడియోలో బిపాసా బసును ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలు విమర్శలకు దారి తీయడంతో తాజాగా దానిపై మృణాల్ స్పందించారు. టీనేజ్‌లో ఉన్నప్పుడు ఆ కామెంట్స్ చేశానని.. తన ఉద్దేశం ఎవ్వరినీ అవమానించడం కాదని పేర్కొంటూ ఇన్‌స్టా స్టోరీ వేదికగా ఓ పోస్ట్‌ని పెట్టారు. “19 ఏళ్ల వయసులో తెలివి తక్కువగా మాట్లాడాను. అవి అందంపై సరదాగా చేసిన వ్యాఖ్యలు.. ఇంతమందిని బాధిస్తాయని నాకు అప్పుడు తెలియదు. అలా మాట్లాడినందుకు తీవ్రంగా చింతిస్తున్నాను. ఎవరినీ అవమానించాలని అలా మాట్లాడలేదు. అది ఎన్నో ఏళ్ల క్రితం సరదాగా సాగిన ఓ ఇంటర్వ్యూ. ఇంత దూరం వస్తుందని అనుకోలేదు. నేను అలా మాట్లాడకుండా ఉండాల్సిందని ఇప్పుడు అనుకుంటున్నాను. ఏళ్లు గడిచేకొద్దీ అందానికి అసలైన నిర్వచనం నాకు అర్థమైంది. అది ఎంతో విలువైనది. మనసుతో చూస్తే ప్రతి దానిలోనూ సౌందర్యం ఉంటుంది” అని రాసుకొచ్చారు.గతంలో ఒక టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. తాను బిపాసా బసు కంటే చాలా అందంగా ఉంటానని చెప్పారు. ఆమె కండలు తిరిగిన పురుషుడిలా కనిపిస్తారని అన్నారు. ఆమెతో పోలిస్తే తాను ఎన్నో రెట్లు అందగత్తెననే కామెంట్స్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలు మృణాల్ మాటలను తప్పుపట్టారు. బిపాసా కూడా పరోక్షంగా “మహిళలంతా దృఢంగా ఉండాలి. అప్పుడే వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. అమ్మాయిలు శారీరకంగా బలంగా కనిపించకూడదు.. అనే పాతకాలపు ఆలోచనల నుంచి బయటకు రావాలంటూ” ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. దాంతో మృణాల్ తన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పారు.

## బిఆర్ఎస్ ప్రశ్నిస్తే ... భయపడుతున్న ఎమ్మెల్యే కుంభం

- చార్జిషీట్ విడుదల కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
- కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం
- బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పిట్టల అశోక్ ముదిరాజ్





యాదాద్రి భువనగిరి జిల్లా
(ఆగస్టు.16)జనసముద్రం న్యూస్

బీబీనగర్ అభివృద్ధిలో కాంగ్రెస్ వైఫల్యంపై బిఆర్ఎస్ గ్రామ శాఖ తరపున శనివారం రోజున చార్జిషీట్ విడుదల కార్యక్రమాన్ని పోలీసులు అడ్డగించడాన్ని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్ తీవ్రంగా ఖండించారు.
బీబీనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు గోలి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు రహదారి బంగ్లాకు చేరుకోగానే వారిని పోలీసులు అడ్డగించారు.
పోలీసులకు బిఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది.రహదారి బంగ్లా గేటు ముందే పిట్టల అశోక్ బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి చార్జ్ షీట్ విడుదల చేయడం జరిగింది.
ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గెలిచి రెండు రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ నేటి వరకు బీబీనగర్లో జరిగిన అభివృద్ధి శూన్యమని,అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని వారు విమర్శించారు.ఎమ్మెల్యే దృష్టి సారించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
పోలీసుల సహాయంతో ఉద్యమాలను అడ్డుకుంటే, ప్రశ్నించే గొంతులను నొక్కి వేసే ప్రయత్నం చేస్తే,రాబోయేరోజుల్లోవారివైఫల్యాలనుప్రజాక్షేత్రంలో ఎండగాడుతామని,వారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు.
ఈకార్యక్రమంలోనాయకులుగుంటిపల్లిలక్ష్మినారాయణ,అమృతంశివకుమార్,దేవరకొండశ్రీనివాస్,మొహమ్మద్ కుతుబుద్దీన్,పంజాల మహేష్ గౌడ్,కట్ట నరేష్,కట్రోత్‌శివ,మర్రిశ్రీకాంత్,పొట్టశ్రీనివాస్,బోయిని కృష్ణ,నరేష్ యాదవ్,రామ్ లక్ష్మణ్, సంతోష్,మహేష్,జానీ పాషా,సద్దాం హుస్సేన్, జలీల్,పిట్టల విజయ్,నరేష్,రాంబాబు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభం.
## శ్రీ పశుపతినాథ్ దేవస్థానం వల్లభాపురంలో.





జనసముద్రం న్యూస్ 16 ఆగస్ట్
ఎల్కతుర్తి మండలం.

ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవస్థానం శివాలయంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ, శివాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా శనివారం ఉదయం 9 గంటలకు శ్రీకృష్ణ భగవాన్ వారి ప్రతిమను ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహించామని ఆలయఅర్చకులుశ్రీసదానిరంజన్‌సిద్ధాంతితెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథంలోని శ్లోకాలను వచనాలను ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానం గా రూపొందించడం జరిగింది అని అన్నారు. దైవ జ్ఞాన విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్నాయని ప్రజలందరూ దైవ జ్ఞానం గ్రంథాలను చదివి ఆచరణలో తెచ్చుకొని దైవ సన్నిధి మోక్షం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి సభ్యులు శివ నారాయణ సింగ్, వెంకటేష్, రాకేష్, కీర్తన్, సాకేత్, రేవతి కల్పన రాణి, శ్రీలత,స్రవంతి, తనుషా, దివిజ, క్షేత్రజ్ఞ, మోక్షజ్ఞ, ఋషి, భవిజ్ఞ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై బహిరంగ చర్చకు రావాలి



జనసముద్రం న్యూస్,ఆగస్టు 16
ఉక్కుంనగరం,విశాఖపట్నం,

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఉక్కునగరం లో CITU, AIDWA, మరియు ప్రజానాట్యమండలి నిర్వహిస్తున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన 78వ వార్డ్ కార్పొరేటర్ Dr.B గంగారావు మాట్లాడుతూ ఈనాటి కేంద్ర ప్రభుత్వంతీసుకుంటున్న నిర్ణయాలు అనాలోచితంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. స్థానిక ఎంపీ శ్రీభరత్ గారు మరియు ఎమ్మెల్యే పల్లాశ్రీనివసరావు ఈ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయాన్ని గాలికి వదిలేసి నేటికీ పునాది కూడా వేయని మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు గనులు కేటాయించాలని కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు. VRS పేరుతో ఉద్యోగులను తొలగించి, కాంట్రాక్ట్ వర్కర్స్ ను తొలగించి ఏ విధంగా ప్లాంట్ నడపుతారని, విశాఖ విమల విద్యాలయం మూసివేయడం సరికాదని, సెంట్రల్ స్కూల్ లో ప్రవేశాలు ఆపడం దేనిని సూచిస్తుందని ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంపై MP మరియు MLA లు బహిరంగ చర్చకు రావాలని అని సవాల్ విసిరారు. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం కనీసం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కూడా చేయకపోవడం చాలా దుర్మార్గం అని మేనేజ్మెంట్ పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఇదే విధంగా స్టీల్ CITU గౌరవాధ్యక్షులు J.అయోధ్యారాం మాట్లాడుతూ ఈ స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ కుటుంబాల ఎంతో మంది ఉన్నత విద్యను అభ్యశించి దేశ విదేశాలలో ఉన్నత పదవులలో కొలువుతీరారని ఈ ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగితే మన దేశ గౌరవం పెరుగుతుందని వీరి జ్ఞానం మన దేశానికి ఎంతో అవసరమని తెలిపారు. రెండ్రోజుల పాటు జరిగే కల్చరల్ ప్రోగ్రామ్స్ లో అందరూ పాల్గొవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, SK.మొహిద్దిన్, పుల్లారావు, ఐద్వా నాయకులు D.వాణి,M.విజయలక్ష్మి,A.సూర్యప్రభ,ప్రజానాట్యమండలిజిల్లాకమిటీజాయింట్‌సెక్రటరీకె.సత్యనారాయణ, స్టీల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు P.రాంబాబు, R.కృష్ణార్జున, మరియు సభ్యులు A.కోటేశ్వరరావు, KTU భాస్కర్, K.అప్పారావు, M.గౌరిశంకరరావు మొదలగువారు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం

- గత కెసిఆర్ ప్రభుత్వంలో 10 ఏండ్లలో ఏ ఒక్కరికి ఒక రేషన్ కార్డు ఇయ్యలేదు
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి
-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





యాదాద్రి భువనగిరి జిల్లా
(ఆగస్టు.16)జనసముద్రం న్యూస్

వలిగొండ దేవిశ్రీ గార్డెన్స్ లో లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వలిగొండలో దాదాపు 3000మందికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని,గత కేసీఆర్ ప్రభుత్వం 10ఎండ్లలో ఏ ఒక్కరికి ఒక్క రేషన్ కార్డు ఇయ్యలేదని అన్నారు.
నాడు వైయస్ఆర్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని,మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని అన్నారు.దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో దొడ్డు బియ్యంకి బదులుగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అయినా అప్పులు కట్టుకుంటూ అన్ని అభివృద్ధి పనులు,అన్ని పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.ప్రజల ఆశిస్సులు కాంగ్రెస్ పార్టీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉండాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనుగెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్, మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి మరియు ప్రభుత్వ అధికారులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవా అవార్డులు అందుకున్న బిక్కవోలు మండలం అధికారులు

జనసముద్రంన్యూస్:బిక్కవోలు ఆగస్ట్:16:

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం:79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్ నందు స్వాతంత్రదినోత్సవవేడుకలుఘనంగా జరుపుగాయి, ఈ సందర్భంగా వివిధ విభాగాలలో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులు అందజేశారు. అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమంత్,బిక్కవోలు మండలం తాసిల్దార్ కృష్ణ,బిక్కవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఎం దుర్గా దేవి, అగ్రికల్చర్ ఆఫీసర్ శామ్యూల్ జాన్, బలభద్రపురం విఆర్ఓ ఎం శ్రీనివాస్, బలభద్రపురం ఎం ఎల్ హెచ్ పి మనీషా లు మండలంలో ప్రజలకిఅందుబాటులోఉంటూ,ఉత్తమసేవలందించినందుకుగాను మంత్రి కందుల దుర్గేష్ మరియు జిల్లా కలెక్టర్ ప్రశాంతి చేతులు మీదిగా ఉత్తమ సేవ పురస్కారాలుఅందుకున్నారు.
వీరికి సహా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండలప్రజలు,సిబ్బందిఅభినందనలుతెలియజేశారు

## ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు మెట్పల్లి పట్టణంలో
## బి ఆర్ ఎస్ నాయకులు ఏ ఈ పరీశీలించారు.





( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణంలో పర్యటించిన మెట్ పల్లి పట్టణ బీఆర్ఏస్ నాయకులు వర్షం కురుస్తున్న నేపథ్యంలో మెట్ పల్లి పట్టణంలో పర్యటించిన బీఆర్ఏస్ నాయకులు.
ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కమిషనర్ సంబంధిత అధికారులను కోరారు.
అంగడి బజార్ ప్రాంతంలో ఎలక్ట్రిసిటీ పోల్ కిందపడగా వెంటనే ఏ ఈ అమరేంధర్ తెలపగ వెంటనే స్పందించిన ఏ ఈ తగు చర్యలు తీసుకోని స్థంబాన్ని ఏర్పాటు చేశారు
ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది కాకుండా చూస్తామని బీఆర్ఏస్ నాయకులు తెలిపారు.
వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటేనే బయటకు రావాలని తెలిపారు
మెట్ పల్లి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు బోయిన్ పల్లి చంద్రశేఖరరావు,ఆకులప్రవీణ్,మొరపు తేజ,ఏనుగందుల శ్రీనివాస్, ఒజ్జెల శ్రీనివాస్,లక్ష్మణ్ మున్సిపల్ ముజీబ్ తదితరులున్నారు

## మొన్న సమస్యలను తెలుసుకున్నాడు నేడు పరిష్కారం చూపిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్
### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు





( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో 9 వార్డు లో ఇటీవల షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ బీర్లప్ప కాలనీ, జి హెచ్ ఆర్ కాలనీ, కిషన్ నగర్ రోడ్డు లో పర్యటనలో భాగంగా కాలనీ వాసులు సమస్యలు తెలుసుకునీ,ఈ రోజు కాలనీ వాసులు సమస్యలు పరిష్కరించన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, మూడు కాలనీ లో టాన్స్ పర్ఫర్ లను ప్రారంభించన్నా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు,
అనంతరం 6 వార్డు సాయిబాబా కాలనీ, టీచర్ కాలనీ లో పర్యటన చేసిన కాలనీ వాసులు సమస్యలు అడిగి తెలుసుకున్నారు, తర్వలో మీ సమస్యలు అని పరిష్కారం అవుతుంది హామీ ఇచ్చారు, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం,చెందితిరుపతిరెడ్డికృష్ణారెడ్డి,మహ్మద్ఇబ్రహీం, శ్రీశైలంగౌడ్,కొప్పునూరిప్రవీణ్,రజిత ముబారక్ అలీ ఖాన్,మాధువలు యాదవ్, రాజు నాయక్, నీరటి వాసు, ఖదీర్, రవితేజ, ఇసాక్, కృష రెడ్డి,రామన్ తేజ, శ్రీకాంత్ ,శ్రీను నాయక్, ప్రవణ్, కిరణ్,గంగమోని సత్తయ్య,సుదర్శన్,మంగఅశోక్,ప్రదీప్,శివవెంకన్నబాబు, చందయ్యశ్రీనివాస్,,తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## టిపిసిసి డెలిగేడ్ కల్వకుంట్ల సుజిత్ రావు



కోరుట్ల నియోజకవర్గం,ఆగస్టు16(జనసముద్రం న్యూస్ )

మెట్ పల్లి : ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రాకూడదని ప్రమాదాలకు గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు కోరారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు పలు సూచనలు చేశారు. 2రోజులపాటు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారని, అందువల్ల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని,పట్టణంతో పాటు పలు మండలాలు, గ్రామాల ప్రజలు వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి దాటవద్దని, శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండవద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్సఫర్స్ తాకవద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు. అదే విధంగా రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హెూల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని, కానీ అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు ప్రభుత్వం సంబంధిత కార్యాలయాలలో అధికారులను అప్రమత్తం చేసిందని ఏదైనా అత్యవసరం అయితే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

## తొట్టెల ఊరేగింపు కార్యక్రమానికి బొక్క జైపాల్ రెడ్డికి ఆహ్వానం



యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.16)జనసముద్రం న్యూస్

బీబీనగర్ పట్టణంలో ఈనెల 17వ తేదీన ఆదివారం రోజు బోనాల పండుగ సందర్భంగా హనుమాన్ వాడ (టీం బ్రదర్స్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తొట్టెల ఊరేగింపుకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రావాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్‌రెడ్డిని ఆహ్వానించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,నిర్వాహకులు కె నాగరాజు,ఆర్ రాజేందర్,జక్కి నగేష్,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కుశంగల మురళి,కుశంగల రాము,మహేష్,లక్ష్మణ్,దొంతిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనాధ యువతి పెళ్లి కోసం సహాయాన్ని అందించిన భావండ్ల మధు మంజుల



కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు 16

కల్వకుర్తి పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మహేశ్వరి అనే ( 20 ) ఏండ్ల యువతి పెళ్లి కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని సహాయాన్ని అందించిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులుకౌన్సిలర్ భావండ్ల మంజుల మధు 10000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు
ఈ కార్యక్రమంలో ఆనంద్ గౌడ్ తదితులు ఉన్నారు

# రెడ్ అలర్ట్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాత్రి సమయంలో భారీ వర్షం పడే అవకాశం జిల్లా కలెక్టర్




**జనసముద్రం న్యూస్ ఆగస్ట్:16:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాతావరణ శాఖ తెలిపినట్లుగా (16.08.2025) సాయంత్రం రాత్రి సమయంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రస్తుతానికి పెద్ద వర్షపాతం లేనప్పటికీ రాత్రికి వర్షాల తీవ్రత పెరిగే అవకాశముందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ తెలిపారు ఈ నేపథ్యంలో జిల్లా రెడ్ అలర్ట్ లో ఉందని కలెక్టర్ పేర్కొని అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి వెంటనే గ్రామాలు రైతులు స్థానిక సిబ్బందిప్రజలకుసమాచారాన్నిచేరవేయాలనిఆదేశించారు రైతులు ముఖ్యంగా సాయంత్రం తర్వాత వాగులు పొలాలకు వెళ్లకూడదని హెచ్చరిస్తూ ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు ప్రమాదాల సందర్భంలో లేదా సహాయం కావాలనిపించినప్పుడు ఇప్పటికే ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములను సంప్రదించవచ్చునని తెలిపారు ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్లు కలెక్టర్ ఆఫీస్ భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ
08744-241950
93929 19743 (వాట్సప్)
సబ్ కలెక్టర్ ఆఫీస్ భద్రాచలం
08743-232444
93479 10737 (వాట్సప్)
ఐ టి డీ ఏ భద్రాచలం
79952 68352 జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు పై నంబర్లకు సమాచారం ఇవ్వగలరని జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం కోరారు

# మాచర్ల లో ఏపీ సిఎం, డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం




**జనసముద్రంన్యూస్, ఆగష్టు 16, మాచర్ల:**
మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ లో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మహిళలు అందరికి ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ.. మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ లోని వడ్డే ఓబన్న విగ్రహం వద్ద మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ షేక్ మాధార్ సాహెబ్, మంజుల అంజి, మహిళా నాయకులు, కార్యకర్తలు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికైన వారితో ప్రమాణస్వీకారాలు చేపిస్తున్న ప్రజా ప్రతినిధులు.

## అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అంటున్న అప్కాబ్ చైర్మన్ తో పాటు,చింతలపూడి ఎమ్మెల్యే. సొంగ రోషన్ కుమార్

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు 16**
కామవరపుకోట మండలం తడికలపూడి పాక్స్ చైర్మన్ తూత బాలాజీ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, స్థానిక ఎమ్మెల్యే రోషన్ కుమార్.నూతనంగా ఎన్నికైన చైర్మన్ డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేపించి సొసైటీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందన్న జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు.సొసైటీలు బాధ్యతాయుతంగా పనిచేస్తే, ప్రతిఫలం ప్రతి రైతు ఇంటికీ చేరుతుందన్న ఎమ్మెల్యేరైతుల అవసరాలు, సమస్యలు తెలుసుకొని ప్రగతికి పునాది వేసే విధంగా పని చేయాలని సూచించిన మాజీ ఎమ్మెల్యే మురళి, రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని రైతుల



అభ్యున్నతికి ప్రణాళికబద్ధంగా పని చేస్తామన్న చింతలపూడిఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్.
ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలురైతులుఅభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అన్నదానం ట్రస్టు కి కూరగాయలు దాత.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 16 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అన్నదాన ట్రస్ట్ కి నూజివీడు వాస్తవ్యులు నక్క సత్యనారాయణ అనే భక్తుడు మూడు టన్నుల కూరగాయలను విరాళముగా శనివారం నాడు శ్రీ స్వామివారి అన్నదాన సూపర్నెంట్ కిషోర్ కి వ్యాన్ ద్వారా తీసుకొచ్చి అందజేశారు.



# ఉచిత బస్సు ప్రాయాణాన్ని స్వాగతించిన రత్నంపేట గ్రామ ప్రజలు



**జనసముద్రం న్యూస్ ఆగస్టు తేది 16:**
కొయ్యురు మండలం అల్లూరిజిల్లా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఆగస్టు 15, 2025 నుంచి అమల్లోకి తెచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్లకు పాడేరు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి గారి యువ సైన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది.
ఈ సందర్భంగా కొయ్యూరు మండలంలోని రత్నంపేట గ్రామంలో మహిళలు ఉచిత బస్సు పథకాన్ని స్వాగతిస్తూ కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు గారి ఫోటోకు పాలాభిషేకం చేసి,స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.
కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగేటి శంకర్రావు, అరకు పార్లమెంట్ బీసీ సంఘ సాధికార కన్వీనర్ నక్కా రాంబాబు,మాజీ సర్పంచ్ దిబ్బ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి




**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,ఆగస్ట్:16**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం: స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు అనపర్తి బస్ స్టాండ్ నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి, బాణా సంచా కాల్చి స్త్రీ శక్తి మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణాన్ని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లిరామకృష్ణారెడ్డిప్రారంభించారు.
యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి,కూటమి నాయకులు, నాయకురాలు స్వయంగా ఉచిత బస్సు టిక్కెట్లను మహిళలకు అందజేశారు, మహిళా ప్రయాణికులతో కలిసి అనపర్తి నుండి బిక్కవోలు వరకు ఉచిత బస్సు ప్రయాణం చేసి బిక్కవోలు శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చిందో ఆ హామీలకు అనుగుణంగా ఒక్కొక్క హామీని అమలు చేసుకుంటూ రావడం జరుగుతుందని,దానిలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ హామీ నెరవేర్చడం జరిగిందని, ఈ పథకం ద్వారా గ్రామాలలోని మహిళలకు రాకపోకలు మరింతసులభం అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

# చిన కాట్రాగెడ్డలో ప్రమాదానికి గురైన ట్యాంకర్.



**జనసముద్రంన్యూస్.ఆగస్టు తేది 16**
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం, బట్టపనుకుల పంచాయతీ పరిధిలోని చిన కాట్రాగెడ్డ వద్ద జాతీయ రహదారి 516ఈ ట్యాంకర్ ప్రమాదానికి గురైంది.రంపుల నుంచి కృష్ణదేవిపేట వైపు వస్తున్న ట్యాంకర్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి.ప్రాణభయంతో డ్రైవర్ ట్యాంకర్ నుంచి బయటకు దూకడంతో నియంత్రణ కోల్పోయిన ట్యాంకర్ కొండను ఢీకొని ముందు భాగం ధ్వంసమైంది.కాని డ్రైవర్కి ప్రమాదం ఏమి జరుగలేదు తృటీలో ప్రమాదం తప్పింది.

# శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో

## ప్రతి శనివారం దాతల సహాయంతో 300 మందికి అన్న ప్రసాద భోజనాలు పంపిణీ

**జనసముద్రంన్యూస్, ఆగష్టు 16**
**పల్నాడు జిల్లా, కారంపూడి,**
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో ప్రతి శనివారం 300 మందికి అన్నప్రసాద భోజనాలకి ఈ వారం దాతలుగా కీర్తిశేషులు కొల్లిపర సత్యనారాయణ జ్ఞాపకార్థం ధర్మపత్ని ధనలక్ష్మి కుమారుడు వెంకట సుబ్బారావు ధర్మపత్ని వెంకటలక్ష్మి కుమారి, గుండా వెంకట రామాంజనేయులు ధర్మపత్ని లక్ష్మి, సయ్యద్ జానీ భాష ధర్మపత్ని రజియా ( డీలర్), షేక్ జానీ భాష ధర్మపత్ని నూరునీషా, కీర్తిశేషులు వందనపు వెంకటప్పయ్య ధర్మపత్ని రామలక్ష్మమ్మ కుమారుడు వెంకటేశ్వర్లు , సుంకేసుల జయ, ఈ వారం దాతలకు సహకరించారు, నారాయణ సేవా కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ ఫౌండర్: భవిరిశెట్టి రామారావు , అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, చింతల శారద, గుండా కమల, పల్లా పద్మ, భాను తేజ, బచ్చు నాగమణి, ఊటుకూరి వాణి,యేచూరి అన్నపూర్ణ, చింతా రేణుక, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# చేరువువీధి యూత్ ఆధ్వర్యంలో కర్రి దుర్గారెడ్డి(డి.ఆర్.99)ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు ఆగస్ట్:16**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చేరువువీధి యూత్ ఆధ్వర్యంలో కర్రిదుర్గారెడ్డి(డి.ఆర్ 99)కి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిగాయి.
ముందుగా డి.ఆర్ కి విజయలక్ష్మి ఫిష్ ఫామ్ అధినేత మరియుపార్టనర్సత్తివీరెడ్డిపూలమాలతోసత్కరించారు .సబ్బేళ్ళ రామారెడ్డి(రెడ్డిసంఘము ప్రెసిడెంట్) సబ్బేళ్ళసుజాతావీరరాఘవరెడ్డి(ఎంపీటీసీ) శాలువా తో సత్కరించారు..
సబ్బేళ్ళసత్యంద్రారెడ్డి(8888),ద్వారంపూడి వీరరాఘవరెడ్డి(వీరబాబు)కర్రిదుర్గారెడ్డి(శ్రీనుగారిమేన ల్లుడు)కర్రి అచ్చిరెడ్డి(4వార్డు మెంబెర్),సత్తి శ్రీకర్ రెడ్డి,సబ్బేళ్ళ సత్యనారాయణ రెడ్డి(ఎస్.వి.వి) మేడపాటి సురేష్ రెడ్డి,కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు..
ఈ కార్యక్రమంలో కొనాల వెంకటరెడ్డి(పెద్దబుజ్జి) తాడి సత్యనారాయణ రెడ్డి,తాడి బాపిరెడ్డి,తేతలి శ్రీనివాసరెడ్డి,కర్రిగంగధర్రెడ్డి,కర్రిసీతారామరెడ్డి,కర్రి గోవిందరెడ్డి,చిర్ల వీరరాఘవరెడ్డి, నల్లమిల్లి చిన్న వెంకటరెడ్డి,దుందుగంగరాజు,అయ్యప్ప,జెమ్మి,సతీష్, గోలుగురి అమ్మిరెడ్డి,సత్తి వెంకటరెడ్డి(కత్తురు వెంకటరెడ్డి),సబ్బేళ్ళ వీరరాఘవరెడ్డి(ఆటో జానీ), ఓగిరెడ్డి వెంకటరెడ్డి,ఖాదర్,నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి(లిల్లి),సబ్బేళ్ళ అనిల్ కుమార్ రెడ్డి, తాడి మహేష్ రెడ్డి,నల్లమిల్లి కార్తిక్ రెడ్డి,దిలీప్ బ్రదర్స్,సుమంత్శర్మ,అశోక్,వినయ్,నాని,రాంకి,రావ ూరెడ్డి,పాల్గొన్నారు..
ప్రత్యేక ఆహ్వానితులు గా కొంకుదురు గ్రామానికి చెందిన కొవ్వూరి వెంకటరామారెడ్డి(88),కొంకుదురు రాము విచ్చేసి డీ.ఆర్.కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



# భవిష్యత్తు బంగారు అవార్డులు అందుకున్న ప్రధాన ఉపాధ్యాయుడు, మరియు విద్యార్థులు ప్రధాన ఉపాధ్యాయులు సమ్మెట. వెంకటరాజు

**రైల్వే కోడూరు జనసముద్రంన్యూస్:ఆగస్ట్:16**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా జిల్లా రైల్వే కోడూరు నియోజికవర్గం ఓబులవారిపల్లె మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె 02 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో:79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి,
ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రధాన ఉపాధ్యాయులు సమ్మెట వెంకటరాజు వారికి భవిష్యత్తు బంగారు అవార్డులు అందజేశారు.
ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ పేద విద్యార్థులకు అందుబాటులోఉంటూ,ఉత్తమ సేవలందించినందుకు గాను జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు, జె డి యు ఎస్ జాతీయ అధ్యక్షులు గ్రేడ్ వన్ ప్రభుత్వ ఉద్యోగులు పాణ్యం సుబ్రమణ్యం స్వామి చేతులు మీదిగా ఉత్తమ సేవా భవిష్యత్తు బంగారు అవార్డు ప్రధాన ఉపాధ్యాయుడు సమ్మెట.



వెంకటరాజు అందుకున్నారు.
అదే పాఠశాలలో విద్యాభ్యాసం అభ్యసిస్తున్న పేద విద్యార్థులు దాదాపు పదిమంది భవిష్యత్తు బంగారు అవార్డులుఅన్నిక్లాసులనుండివిద్యార్థులుఅందుకున్నారు పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసుకొని ఉన్నత పాఠశాల లొ దూర ప్రాంతాలలో విద్యను అభ్యసిస్తున్న పూర్వ మహిళ విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అవార్డు వరించింది, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మెట వెంకటరాజు భవిష్యత్తు బంగారు అవార్డు అందుకొని వారి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పూర్వ విద్యార్థులకు బంగారు విద్యా భవిష్యత్తు అవార్డు అందించిన శాశ్వత నిత్య అన్నదాత జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు జె డి యు ఎస్ జాతీయ అధ్యక్షులు ఎంతోమంది ఆకలి తీరుస్తూ శాశ్వత నిత్య అన్నదాతగా పేరొందిన గొప్ప దాన గుణశీలి పగ వారిని అభిమానంతో పలకరించే ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి వారిని ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేసిన రైల్వే కోడూరు తాలూకా వ్యాప్తంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేటు ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు గ్రామ పెద్దలు ఎంతో మంది ప్రజలు గొప్ప అభినందనలు తెలిపారు అని ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సమ్మెట వెంకటరాజు పత్రికా రంగానికి తెలియజేశారు.

# హుజురాబాద్ పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**జనసముద్రం న్యూస్**
**కరీంనగర్ జిల్లా ఆగస్టు 16హుజురాబాద్**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో టెట్రా స్కూల్ ఆవరణంలో త్రైత సిద్ధాంతం వారి ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజరాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా శనివారం శ్రీకృష్ణ భగవాన్ వారి ప్రతిమను ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహించామని హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథంలోని శ్లోకాలను వచనాలను ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానం గా రూపొందించడం జరిగింది అని అన్నారు. దైవ జ్ఞాన విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం,తెలుగు పండుగల



విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకుపరిష్కారమార్గాలుఉన్నాయని ప్రజలందరూ దైవ జ్ఞానం గ్రంథాలను చదివి ఆచరణలో తెచ్చుకొని దైవ సన్నిధి మోక్షం పొందాలని కోరారు.
ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, సభ్యులు సతీష్ చారి,గోపికృష్ణ,తిరుపతి,రాహుల్,శ్రావణ్,సిద్దార్థ్,అభి రామ్, రామస్వామి,రాంబాబు,శ్రీధర్,శివ సాయి, ఫణిందర్, కుమారస్వామి, సంతోష్, శ్రీదేవి, జ్యోతి, సరిత, చంద్రమ్మ, పద్మ, రాధిక, మౌనిక, దివ్య, అవని, ప్రియాంక, అద్వితీయ, ఆశ్రిత, నక్షత్ర, ఆరాధ్య, అక్షర,మోక్ష,రావణ్, తదితరులు కృష్ణాష్టమి వేడుకలో పాల్గొన్నారు